మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దళిత పక్షపాతి

- దళిత స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు
- ప్రభుత్వాన్ని ప్రశ్నించాలనుకునే వారిని భయపెట్టేందుకే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్
- విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ దళిత నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం

సూర్యాపేట టౌన్, మార్చి 14: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక దళిత స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని పెన్‌పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సూర్యాపేట మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం విమర్శించారు. దళితుల పక్షపాతి, ప్రజల పక్షాన పోరాడే మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దళిత స్పీకర్‌ను అవమానించారని అబద్ధపు ప్రచారంతో అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని దళితులుగా తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో దళిత మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని భయపెడితే ఇంకెవరూ ప్రశ్నించరు అనుకోవడం అవివేకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశానికి రోల్‌మోడల్ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అవమానిస్తున్న రేవంత్‌రెడ్డి తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిలదే అని కొనియాడారు. నీళ్లు లేక పెన్‌పహాడ్ మండలంలో చివరి ఆయకట్టుకు చెందిన రైతుల పంటలు ఎండిపోవడాన్నే జగదీశ్‌రెడ్డి ప్రస్తావించారని, ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నిస్తే స్పీకర్‌ను అవమానించారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రిగా జగదీశ్‌రెడ్డి దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని, ఎంతో మంది దళిత నాయకులను ప్రజాప్రతినిధులను చేశారని గుర్తుచేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ జనరల్ స్థానంలో దళిత మహిళను చైర్‌పర్సన్‌గా చేస్తే ఆమెను దించేందుకు ప్రయత్నాలు చేసింది మీరు కాదా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, కుటుంబానికి పెద్ద అని బాధ్యతగా వ్యవహరించాలని అన్నారని, అది బాధ్యతను గుర్తు చేయడం తప్ప అవమానించడం కాదన్నారు. పదే పదే దళిత స్పీకర్‌ను అవమానించారని కాంగ్రెస్ మంత్రులు పేర్కొంటూ స్పీకర్‌ను మరింత అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు మంత్రిగా పని చేసిన జగదీశ్‌రెడ్డికి సభా మర్యాదలు తెలుసని, సమస్యలపై ప్రశ్నిస్తే దాన్ని వక్రీకరించి దుష్ప్రచారం చేయడం మానుకోవాలని సరికాదన్నారు. దళితుల మనోభావాలను జగదీశ్‌రెడ్డి నిజంగా దెబ్బతీసి ఉంటే తాము ఈ సమావేశం పెట్టేవాళ్లం కాదన్నారు. ప్రభుత్వం జగదీశ్‌రెడ్డికి క్షమాపణలు చెప్పి సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే సమస్యలపై చర్చించి మంచి పాలన అందించాలని హితవు పలికారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొల్లె జానయ్య, నాయకులు వల్దాస్ జానీ, బత్తుల ప్రసాద్, ఉపేందర్, మాజీ సర్పంచులు సుధాకర్, నెమ్మాది నగేశ్, నవిలె ఉపేందర్, మెట్టు వినోద్, మల్లేశ్, నెమ్మాది వీరబాబు, మంద కమలాకర్, తిరుమలేశ్, కనుకు రేణుక, శ్రీను, సూరారపు జానయ్య, గోగుల నగేశ్, అనుములపురి జానయ్య, నెమ్మాది కృష్ణ, నర్ర పరమేశ్, కోడి రవి తదితరులు పాల్గొన్నారు.

'జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అనైతికం'

మేళ్లచెర్వు, మార్చి 14: తెలంగాణ శాసనసభ సమావేశాల నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం అనైతికమని బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మాజీ మండలాధ్యక్షుడు ధరావత్ రవీంద్రనాయక్ అన్నారు. మండల పరిధిలోని హేమ్లా తండాలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతుల పంటలకు నీళ్లు సక్రమంగా ఇవ్వడం లేదని ప్రశ్నించినందుకు సస్పెండ్ చేయడం సరికాదని పేర్కొన్నారు. జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకే..

నూతనకల్: ప్రజా సమస్యలపై ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని ఎర్రపహాడ్ మాజీ ఎంపీటీసీ గాడ్దుల లింగరాజు అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్న జగదీశ్‌రెడ్డి పై ప్రభుత్వం కక్షగట్టి ఆయన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నారాయణ, అనిల్, కృష్ణమాచారి, లింగయ్య, రామస్వామి, వెంకన్న, సైదులు, అశోక్, సతీశ్, ఉమేశ్ పాల్గొన్నారు.

ఎస్‌ఐ తిట్టాడని మహిళ ఆత్మహత్యాయత్నం

- ప్రహరీ నిర్మాణం విషయంలో గొడవ..

సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వల్లాల రమణ

చివ్వెంల, మార్చి14 : ఇంటి స్థలం విషయంలో ఎస్‌ఐ తిట్టాడని మనస్థాపానికి గురైన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు వల్లాల రమణ కుమారుడు శివరామకృష్ణ వివరాల ప్రకారం కుడకుడలో వల్లాల రమణ ఇంటి పక్కన ఉన్న కొత్త శైలజ భర్త సైదులు ప్రహరీ విషయంలో ఈ నెల 7న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకునేందుకు ఈ నెల 15న వాయిదా వేశారు. గురువారం ఎస్‌ఐ మహేశ్, కొత్త సైదులు ఇంటి ముందు నిలబడి వారికి అనుకూలంగా ప్రహరీ నిర్మించేందు సహకరించారు. అదే సమయంలో వల్లాల రమణ భర్త జానకిరాములుకు అనారోగ్యంగా ఉండడంతో బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని దవాఖానకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రహరీ నిర్మించారని, ఇది సరైంది కాదని ఎస్‌ఐని అడుగగా రమణపై ఇష్టం వచ్చినట్లుగా దుర్భాషలాడాడు. ఇరుగు పొరుగు వారు నవ్వడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న వివిధ రకాల ట్యాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తమ తల్లి ఆత్మహత్యాయత్నానికి కారకులైన కొత్త సైదులు, కొత్త శైలజ, వల్లాల సురేశ్, సుతారి మేస్త్రి కృష్ణపై చర్యలు తీసుకోవాలని రమణ కొడుకు శివరామకృష్ణ కోరారు. ఈ విషయంపై ఎస్‌ఐ మహేశ్‌ను సంప్రదించగా వల్లాల రమణ కుమారుడు శివరామకృష్ణపై ఫిర్యాదు రావడంతో విచారణ నిమిత్తం కుడకుడలోని వల్లాల రమణ ఇంటి ఆవరణలోకి వెళ్లినట్లు తెలిపారు. ఇదే సమయంలో కొత్త సైదులు, శైలజ ప్రహరీ నిర్మాణం జరుగుతుండగా వల్లాల రమణ గొడవకు దిగుతుండగా గొడవ ఎందుకని నచ్చజెప్పే ప్రయత్నం చేసి వెళ్లినట్లు చెప్పారు. ఆత్మహత్యాయత్నం విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఆయన చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ హైదరాబాద్‌లో నూతన నగరం ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్స్ కలవు. 100 చ.గజాలు 6 లక్షలు మాత్రమే... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 100% రిటర్న్స్... EMI కలదు. Cont: 8008091512.
NT-330716

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలుబుచ్చిన లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

- జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణుల నిరసన
- ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం

మఠంపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

గరిడేపల్లిలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

చింతలపాలెంలో ..

పాలకవీడులో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నేరేడుచర్ల, మార్చి 14: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడంపై జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే సస్పెన్షన్ విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మిర్యాలగూడ –కోదాడ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ డి.అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, నాయకులు పిచ్చిరెడ్డి, శ్రీను, వెంకన్న, లచ్చిరెడ్డి, రాజేశ్, శేఖర్, శ్రీనునాయక్, రాములు, రవీందర్, గురవయ్య, భిక్షారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగార్జున, సుదర్శన్, భరత్, రాంరెడ్డి, పుల్లయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మఠంపల్లిలో నాయకులు నిరసన ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, దాసరి విజయలక్ష్మి వెంకటరమణ, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, బాణోతు పాండునాయక్, బద్రం రాజు రామారావు, జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో నాయకుల రాస్తారోకో

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి, సీనియర్ నాయకుడు డాక్టర్ కేఎల్‌ఎన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు పల్లె నాగిరెడ్డి, గల్లా సైదులు, అంజిరెడ్డి, షేక్ అలీ, జయమ్మ, ధనమూర్తి, నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీలు వీరబాబు, శంభిరెడ్డి, ములకలపల్లి రాంబాబు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణనాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు కీత జ్యోతిరామారావు, రాం సైదులు, గాలి రామకృష్ణ, తోట భిక్షం, భాస్కర్, అబ్దుల్ నబీ, ప్రధాని సైదులు, హేమ్లానాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ, నట్టే సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాస్‌యాదవ్, అధికార ప్రతినిధి ఉసిరికాయల వెంకట్ గౌడ్, నాయకులు నాగిరెడ్డి, శివారెడ్డి, నరేశ్, రామ బాలాజీ, శ్రీనివాస్, పెద్ద సైదులు, వెంకటరెడ్డి, గోవింద్, హనుమంతరావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండల కేంద్రం పాలకవీడులో బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు రామారావు, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు.

పేద విద్యార్థినికి ఆర్థిక చేయూత

విద్యార్థిని ఉమకు ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్ర మండలి సభ్యులు

కోదాడ టౌన్, మార్చి 14: ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందజేసి అండగా ఉంటామని డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థిని బాలెబోయిన ఉమకు శుక్రవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో కోదాడ మిత్ర మండలి సభ్యులతో కలిసి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్యబాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు, పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాబు, ఓరుగంటి రవి, లింగారెడ్డి, తీగల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష

చింతలపాలెంలో దీక్షలో పాల్గొన్న నాయకులు

చింతలపాలెం, మార్చి 14: ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చే వరకు రాష్ట్రంలో గ్రూప్-1, 2, 3 సహా ఇతర పరీక్షల ఫలితాలను, నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కణితి ప్రశాంత్, నాయకులు బాలచంద్రుడు, శ్రీను, సోమయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

'భూమి లేని పేదలకు రూ.12 వేలు ఇవ్వాలి'

కూలీల సమస్యలను తెలుసుకుంటున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 14: ఉపాధి హామీ జాబ్‌కార్డుతో సంబంధం లేకుండా భూమి లేని పేదలందరికీ సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి వ్యవసాయ కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు తంగెళ్ల గోపరాజు, నాయకులు మాదూరి నరసింహాచారి, కట్ట కృష్ణారావు, బిందు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం తగదు : సీపీఎం

హుజూర్‌నగర్: 14వ వార్డులో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్, మార్చి 14: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో జాప్యం తగదని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 14వ వార్డులో మాజీ కౌన్సిలర్ త్రివేణితో కలిసి శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి స్థలాలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలులో నిర్లక్ష్యం వహిస్తే ప్రజా క్షేత్రంలో తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యోన, చిన్న వీరమల్లు, వెంకటనారాయణ, వీరస్వామి, వెంకటనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట

గరిడేపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ తెలిపారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ కళమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సమస్యలపై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు తుమ్మల సైదయ్య, భిక్షం, బి.శ్రీనివాస్, సారెడ్డి సైదిరెడ్డి, సోమయ్య, వెంకటేశ్వర్లు, అర్జున్, శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.

చిలుకూరు: సీపీఎం మండల కార్యదర్శి నాగాటి రాములు ఆధ్వర్యంలో కొండాపురం గ్రామంలో సీపీఎం పోరుబాట నిర్వహించారు. నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, లింగ మల్లయ్య, దొంగరి కోటేశ్వరరావు, యాదాల వీరస్వామి, కందుల జయరాజ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూర్.ఎస్, మార్చి 14: మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన సుదగాని సందీప్ ఏటి నుంచి ఇసుక తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

'భగత్‌సింగ్ వర్ధంతి సభలను జయప్రదం చేయాలి'

సూర్యాపేట టౌన్, మార్చి 14: బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎందరో త్యాగధనుల పోరాటంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని నేడు పాలకులు కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదనంతా విదేశాలకు తరలిస్తున్నారని, ప్రజల దృష్టి మరల్చేందుకు కులం, మతం పేరుతో మాయలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.

గ్రూప్-3 ఫలితాల్లో ప్రతిభ

లక్ష్మీనారాయణ (192వ ర్యాంక్)

కోన సతీశ్ (211వ ర్యాంక్)

బూర సతీశ్ (318వ ర్యాంక్)

గరిడేపల్లి, మార్చి 14: టీజీపీఎస్సీ శుక్రవారం విడుదల చేసిన గ్రూప్-3 ఫలితాల్లో మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన కీత లక్ష్మీనారాయణ ప్రతిభ చూపాడు. రాష్ట్రవ్యాప్తంగా 192వ ర్యాంక్ సాధించాడు. కాగా, గతంలోనూ ఆయన గ్రూప్-4, సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం చౌటుప్పల్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణను గ్రామస్తులు అభినందించారు.

గట్టికల్ వాసికి 211వ ర్యాంక్

ఆత్మకూర్.ఎస్: మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కోన లింగయ్య, పద్మ దంపతుల కుమారుడు కోన సతీశ్ గ్రూప్-3 ఫలితాల్లో స్టేట్ 211వ ర్యాంక్ సాధించాడు. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సతీశ్ గత సెప్టెంబర్‌లో విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో సత్తా చాటి ఉద్యోగానికి ఎంపికైనప్పటికీ గ్రూప్స్‌కు ప్రాధాన్యమిచ్చి గ్రూప్-3లో ర్యాంక్ సాధించాడు. సతీశ్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టంగా మారిన ఈ రోజుల్లో మూడు ఉద్యోగాలు సాధించిన సతీశ్‌ను గ్రామస్తులు అభినందించారు.

నారాయణపురం వాసికి 318వ ర్యాంక్

చిలుకూరు: మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బూర సతీశ్ గ్రూప్-3 ఫలితాల్లో 318వ ర్యాంక్ సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లోనూ సతీశ్‌కు 206వ ర్యాంక్ వచ్చింది. గతంలో గ్రూప్-4, రైల్వే ఉద్యోగాలకు ఎంపికైన ఆయన ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ప్రభుత్వ కొలువులు సాధించానని సతీశ్ తెలిపారు. ఈ సందర్భంగా సతీశ్‌కు గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా హోలీ సంబురాలు

నేరేడుచర్లలో హోలీ సంబురాల్లో బీఆర్‌ఎస్ నాయకులు

జిల్లా కేంద్రంలో హోలీ సంబురాల్లో చిన్నారి సందడి

సూర్యాపేట టౌన్, మార్చి 14: హోలీ వేడుకలను జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులను చల్లుకున్నారు. యువత నృత్యాలు చేస్తూ, కేరింతలు కొడుతూ సందడి చేశారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో హోలీ వేడుకలను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో నాయకులు నెమ్మాది భిక్షం, జీడి భిక్షం, వల్దాస్ జాని, బత్తుల ప్రసాద్, ఉపేందర్, మాజీ సర్పంచులు సుధాకర్, నెమ్మాది నగేశ్, వినోద్, మల్లేశ్, నెమ్మాది వీరబాబు, మంద కమలాకర్, తిరుమలేశ్, కనుకు రేణుక, శ్రీను, సూరారపు జానయ్య, గోగుల నగేశ్, అనుములపురి జానయ్య, నెమ్మాది కృష్ణ, నర్ర పరమేశ్, కోడి రవి పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ ఆధ్వర్యంలో, గణేశ్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకుడు మీలా వంశీ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ లంబాడీ నాయకులు, ఉద్యోగులతో కలిసి సంబురాల్లో పాల్గొన్నారు. కొత్త బస్టాండ్ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ పాల్గొని కృత్రిమ రంగులపై అవగాహన కల్పించారు.



సూర్యాపేట టౌన్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో ..



నూతనకల్: మిర్యాల గ్రామంలో..

మునగాల: కలకోవ గ్రామంలో హోలీ సంబురాలు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహిళా అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు